క్లుప్తంగా

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు



జడ్చర్ల టౌన్‌: మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు విద్యానగర్‌లో ఉన్న రేణుకాఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గశిరమాసం పురస్కరించుకుని ఆలయంలో వేంకటేశ్వరస్వామి ఆకృతిలో పూలను పేర్చి దీపాలు వెలిగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పశువైద్య శిబిరం విజయవంతం



హన్వాడ: మండలంలోని పెద్దర్పల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతమైంది. టంకర పశువైద్యాధికారి జిషాన్‌ పశువులకు వైద్య పరీక్షలు చేశారు. పశువుల్లో తలెత్తున్న గర్భకోశ వ్యాధి చికిత్సలు, దూడల్లో నట్టల నివారణకు చర్యలు, పలురకాల వ్యాధులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్‌ వాసుదేవ్‌, గోపాల మిత్ర రాజేష్‌, పశువైద్య సిబ్బంది, పాడిరైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్‌ క్రీడలు: హైదరాబాద్‌లోని కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి ఇండోర్‌ స్టేడియంలో ఇటీవలే జరిగిన మార్షల్‌ ఆర్ట్స్‌ ఓపెన్‌ చాంపియన్‌షిప్‌లో పద్మావతికాలనీలోని లిటిల్‌ ఏంజిల్స్‌ పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్‌ ఉజ్వల తెలిపారు. మంగళవారం పతకాలు పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌, ఉపాధ్యాయులు అభినందించారు. ఆయా విభాగాల్లో విద్యార్థులు లావణ్య, గణేష్‌ బంగారు, రామేశ్వరి, సాయికృష్ణ, శివకుమార్‌ వెండి, గీతిక, అవంతిక, సంగీత, భానుప్రకాశ్‌, ప్రవీణ్‌ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. కరాటే మాస్టర్‌ ఎస్‌కే.మోసీన్‌, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌, తిరుపతిరెడ్డి, స్వాతి, రాఘవేందర్‌, వెంకటేశ్‌ పాల్గొన్నారు. విద్యార్థులను డ్రాగన్‌ షోటోకాన్‌ కరాటేడూ స్పోర్ట్స్‌ ఫౌండర్‌ సాలంబిన్‌ ఉమర్‌, చీఫ్‌ ఎగ్జామినర్‌ అమ్రేష్‌ ప్రశంసించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



హన్వాడ: పంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని పంచాయతీ కార్మికులు డిమాండ్‌ చేశారు. మంగళవారం తహసీల్దార్‌ కిష్టునాయక్‌కు వారు వినతిపత్రం సమర్పించారు. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తంచేశారు. పంచాయతీల్లో పనిచేసే కార్మికులను మల్టీ పర్పస్‌ వ్యవస్థను రద్దుచేసి పర్మినెంట్‌ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో మల్టీ పర్పస్‌ వర్కర్స్‌ అసోసియేషన్‌ నాయకులు నాగన్న, బాలకిష్టయ్య, బాలమ్మ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

మహమ్మదాబాద్‌: వ్యవసాయ, అనుబంధ కూలీల అసంఘటిత కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని టీవీవీ నాయకులు ఆరోపించారు. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వారు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అసంఘం నాయకురాలు స్వాతి, మంగమ్మ, అలవేలు, రవి, ఆంజనేయులు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది ప్రజాపాలన

స్టేషన్‌ మహబూబ్‌నగర్‌: సబ్బండవర్గాల ఆత్మగౌరవాన్ని చాటేలా కాంగ్రెస్‌ పార్టీ ప్రజాపాలన కొనసాగిస్తోందని ఆపార్టీ సీనియర్‌ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు హనీఫ్‌అహ్మద్‌ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ పాలనను కూకటివేళ్లతో పెకిలించేందుకు కాంగ్రెస్‌ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర తెలంగాణ సబ్బండవర్గాల ప్రజలను మేల్కొల్పిందని పేర్కొన్నారు.

స్వెటర్లు పంపిణీ

దేవరకద్ర: స్థానిక పంచాయతీలో పనిచేసే మహిళా పారిశుద్ధ్య సిబ్బందికి కుర్వ సంఘానికి చెందిన కే.వీ.రాజు మంగళవారం స్వెటర్లు పంపిణీ చేశారు. చలికాలంలో ఉదయం వేళ గ్రామంలోని వీధులను శుభ్ర చేసే మహిళా సిబ్బంది చలిని తట్టుకోడానికి వీటిని ధరించి పనులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈఓ సీత్యానాయక్‌ పాల్గొన్నారు.

బహుజనుల వీరుడు పండుగ సాయన్న

- పేదల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి సాయన్న
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌

జెడ్పీసెంటర్‌(మహబూబ్‌నగర్‌): తెలంగాణ రాబిన్‌హుడ్‌, బహుజనుల వీరుడు పండుగ సాయన్న అని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ అన్నారు. పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం గ్రీన్‌బెల్ట్‌లోని సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. పేదల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి సాయన్న అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌ రాజేశ్వర్‌గౌడ్‌, ముడా మాజీ చైర్మన్‌ వెంకన్న, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ నర్సింహులు, మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, గణేష్‌, నాయకులు శివరాజు, పల్లెరవి, అహ్మదోద్దీన్‌, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, గాయత్రి పాల్గొన్నారు.

బడుగువర్గాల ఆశాజ్యోతి సాయన్న

బహుజన వీరుడు పండుగ సాయన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ముడా చైర్మన్‌ లక్ష్మణ్‌ యాదవ్‌ అన్నారు. సాయన్న వర్ధంతి సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ పండుగ సాయన్న చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో పెట్టాలని పండుగ సాయన్న సామాజిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణముదిరాజ్‌ అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల అర్పించారు. తెలంగాణ రజక రిజర్వేషన్‌ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శివన్న, రాజు, నగేష్‌, పవన్‌కుమార్‌ పాల్గొన్నారు.

■ పండుగ సాయన్న చరిత్రను కథలుగా చెప్పుకుంటారని కాంగ్రెస్‌ నేత ఎన్పీ వెంకటేశ్‌, మున్సిపల్‌ చైర్మన్‌ ఆనంద్‌గౌడ్‌ అన్నారు. సాయన్న వర్ధంతి సందర్భంగా సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ అనిత, వైస్‌ చైర్మన్‌ విజయ్‌కుమార్‌, కౌన్సిలర్‌ విఠల్‌రెడ్డి, రామకృష్ణ, వ్రెంకటేశ్‌, హన్మంతు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో పండుగ సాయన్న విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బీఆర్‌ఎస్‌ నాయకులు



పండుగ సాయన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

■ జిల్లా కేంద్రంలోని పాతపాలమూరు చౌరస్తాలో పండుగ సాయన్న చిత్రపటానికి బహుజన మహనీయుల శోభాయాత్ర ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా కన్వీనర్‌ పాతూరు రమేష్‌, నాయకులు సింగిరెడ్డి పరమేశ్వర్‌, గుగ్గిళ్ల కృష్ణయ్య, మల్లెపోగు ప్రవీణ్‌కుమార్‌, శివన్న, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

■ పాలమూరు యూనివర్సిటీలో పండుగ సాయన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పీజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ చంద్రకిరణ్‌ మాట్లాడారు. ఈ సందర్భంగా బెక్కం జనార్దన్‌ రచించిన పండుగ సాయన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు. బీసీ విద్యార్థిసంఘం నాయకులు తాయప్ప, అధ్యాపకులు కృష్ణయ్య, భూమయ్య, రామ్మోహన్‌, వెంకటేష్‌ పాల్గొన్నారు.



హన్వాడలో..

■ హన్వాడలో బహుజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముదిరాజ సంఘం నాయకులు పల్లెమోని యాదయ్య, లక్ష్మయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

■ జడ్చర్ల మండలంలోని పోలేపల్లిలో పండుగ సాయన్నకు మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ముదిరాజ్‌, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించారు.

■ గండేడ్‌ మండలంలో ముదిరాజ్‌ సంఘం నాయకులు ఏపీ రాములు, గిరమోని శ్రీనివాస్‌, మండల ఉపాధ్యక్షుడు గిరమోని ఆంజనేయులు పండుగ సాయన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

అదనపు తరగతులు తీసుకోండి

- కలెక్టర్‌ విజయేందిర బోయి

హన్వాడ: ఫిజిక్స్‌, గణిత సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థులకు అదనపు తరగతులు తీసుకోవాలని కలెక్టర్‌ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం మండలంలోని వేపూర్‌ జెడ్పీహెచ్‌ఎస్‌ను ఆమెను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో క్లాసులన్నీ తిరుగుతూ విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానంగా పదో తరగతి విద్యార్థులతో సబ్జెక్ట్‌ల్లో బోధనపై ఆరాతీశారు. ఫిజికల్‌ సైన్స్‌, గణిత సబ్జెక్టులు కఠినంగా ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. ఈసందర్భంగా ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులను పిలిచి మాట్లాడారు. సబ్జెక్టులపై పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.

వంట కార్మికులపై ఆగ్రహం

పాఠశాలలోని వంట గదులను పరిశీలించిన కలెక్టర్‌ అక్కడ కూరగాయలు, వంట సామగ్రి చిందరవందరగా పడి ఉండటంపై వంట కార్మికులు, సిబ్బంది అసహనం వ్యక్తం చేశారు. స్టోర్‌ రూంను, వంట గదిని శుభ్రంగా పెట్టుకోవాలని, రంగులు వేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మదన్‌మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.



వంట గది, స్టోర్‌రూంను పరిశీలిస్తున్న కలెక్టర్‌ విజయేందిర బోయి

ధార్మికతను పెంచడానికే కంఠస్థ పోటీలు

- టీటీడీ జిల్లా సహాయకులు డా.ఉత్తరాపల్లి రామాచారి

స్టేషన్‌ మహబూబ్‌నగర్‌: చిన్నారుల్లో బాల్యం నుంచే ధార్మికతను పెంచడానికి ప్రతి ఏటా భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నామని టీటీడీ జిల్లా సహాయకులు డాక్టర్‌ ఉత్తరాపల్లి రామాచారి అన్నారు. మంగళవారం టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్‌ ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతను పారాయణం చేయడమే కాకుండా అందులోని సారాంశాన్ని జీవితంలో ఆచరించాలని కోరారు. ఈ పోటీలకు అపూర్వ స్పందన లభించిందన్నారు. 280 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్‌ కె.రాములుగౌడ్‌, శ్రీశైలం, హనుమంతురెడ్డి, పి.తారకం, ఎం.రజని, వరలక్ష్మి, ఉమారాణి, టి.నాగశివలక్ష్మి వ్యవహరించారు. ఎం.శ్రీరాములు, జె.బాలరాజు, బిల్లకంటి రాములు, సురేష్‌చంద్‌ దూత్‌, ఎత్తెపు కేశవులు, చంద్రకళారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ఏనుగొండ నర్సింలు భోజన వసతి ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు ఇచ్చారు. 150 మందికి శ్రీమద్‌రామాయణం పుస్తకాలను అందజేసినట్లు రామాచారి తెలిపారు.



గెలుపొందిన విద్యార్థులతో రామాచారి

విజేతల వివరాలు

■ ఈ పోటీల్లో 6, 7 తరగతుల్లో పి.గణేష్‌, ఎ.చైతన్య, హర్షవర్ధన్‌, 8, 9 తరగతుల విభాగంలో కీర్తన, పూజ, దీక్షిత, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు.

■ 18 ఏళ్లు పైబడిన విభాగంలో సంపూర్ణ భగవద్గీత పోటీల్లో చుక్కాయపల్లి శ్రీదేవి, ఎంగీత, ఎం.ప్రతిభ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

ఉపాధ్యాయుల సమ్మె

- తాత్కాలిక సిబ్బందితో విద్యా బోధన



మిడ్జిల్‌: సమస్యల పరిష్కారం కోసం కస్తూర్బా బాలికల విద్యాలయం(కేజీబీవీ) ఉపాధ్యాయులు మంగళవారం సమ్మె బాట పట్టారు. దీంతో విద్యాబోధన నిలిచిపోయింది. మధ్యాహ్నం తర్వాత జిల్లా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటుచేసినట్లు ఎంఈఓ సుధాకర్‌ తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి మహిళా ఉపాధ్యాయురాళ్లను పిలిపించి విద్యాబోధన కొనసాగించారు.

మహబూబ్‌నగర్‌ ఎడ్యుకేషన్‌: జిల్లా వ్యాప్తంగా సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమ్మె బాట పడ్డారు. జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సమగ్ర శిక్ష సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌ మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న 600 మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యాదగిరి, ట్రెజరర్‌ విక్రమ్‌, ఖాజామైనోద్దీన్‌, మహేష్‌, గంగమ్మ, శంకరమ్మ పాల్గొన్నారు.

మూతబడిన ఎమ్మార్సీ కార్యాలయం

జడ్చర్ల టౌన్‌: సమగ్రశిక్ష ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లటంతో ఎమ్మార్సీ కార్యాలయం మూతబడింది. సమస్యల పరిష్కారం కోసం నాలుగురోజుల పాటు నిరసన వ్యక్తం చేసిన ఉద్యోగులు సమ్మెకు దిగారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన



జడ్చర్లలో బీఆర్‌ఎస్‌ నాయకుల నిరసన

- తెలంగాణ తల్లి విగ్రహం, చిత్రపటాలకు పాలాభిషేకాలు

భూత్పూర్‌: తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్చిన రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్‌ నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. మంగళవారం పట్టణంలోని చౌరస్తాలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్‌ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మున్సిపల్‌ చైర్మన్‌ బస్వరాజ్‌గౌడ్‌, విండో చైర్మన్‌ కదిరె అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్‌, మత్స్యసహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు మనిమోని సత్యనారాయణ, కౌన్సిలర్‌ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్‌ నాయకులు నారాయణ గౌడ్‌, మురళీధర్‌ గౌడ్‌, మైనార్టీసెల్‌ రాష్ట్ర నాయకుడు మహ్మద్‌సాదిక్‌, సత్యనారాయణ, డీలర్‌ నర్సింహులు, గొడుగురాజు, వెంకట్రాములు ఉన్నారు.



భూత్పూర్‌లో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్‌ నాయకులు

అడ్డాకుల: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌ నాయకులు తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, బాలరాజు, మహేష్‌ యాదవ్‌, రమేష్‌, కృష్ణయ్య ఉన్నారు.

జడ్చర్ల టౌన్‌: నియోజకవర్గ కేంద్రంలోని అంబేడ్కర్‌ చౌరస్తాలో బీఆర్‌ఎస్‌ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పుష్పలత, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్‌ కోడ్గల్‌ యాదయ్య పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి అవమానపర్చారంటూ కాంగ్రెస్‌ పార్టీపై వారు మండిపడ్డారు. కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు. శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తాగునీటి కోసం బోర్‌

మహబూబ్‌నగర్‌ మున్సిపాలిటీ: స్థానిక ప్రభుత్వ బీఈడీ కళాశాలలో తాగునీటి కోసం మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బోర్‌ వేయించారు. ఇటీవల ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఈ కళాశాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బోర్‌ వేయించాలని మున్సిపల్‌ చైర్మన్‌కు సూచించగా పవర్‌బోర్‌ వేయించారు.

నేడు కంఠస్థ పోటీలు

నవాబుపేట: మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నాగ్యానాయక్‌ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్థానిక జెడ్పీ పాఠశాల ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

జెడ్పీసెంటర్‌(మహబూబ్‌నగర్‌): మహబూబ్‌నగర్‌ పట్టణంలోని 132/33 కేవీ విద్యుత్‌ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మెయింటనెన్స్‌ నిర్వహణ కారణంగా బుధవారం పట్టణం మొత్తం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మంగళవారం పట్టణ ఏడీ ధాపుర్యనాయక్‌ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు కరెంటు ఉండదని అన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు.

చీరలు అందజేత

హన్వాడ: మండలంలోని పెద్దర్పల్లి పంచాయతీలో మహిళా కార్మికులకు మంగళవారం బీజేపీ నాయకులు చీరలు పంపిణీ చేశారు. ఆ పార్టీ నాయకుడు రఘురాంగౌడ్‌ ఆధ్వర్యంలో పార్టీ మండలాధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా కార్యదర్శి కొండబుచ్చిరెడ్డి చీరలు అందజేశారు. రఘురాంలుగౌడ్‌, శ్రీను, నాయకులు చెన్నయ్యగౌడ్‌, అంజయ్య, గోవర్ధన్‌, అంజిలయ్యగౌడ్‌, ఈరన్న, గోపాల్‌, రంగన్న పాల్గొన్నారు.

వృద్ధులకు పింఛన్లు

నవాబుపేట: వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెల తన సొంత ఖర్చుల నుంచి పింఛన్లు అందిస్తున్నట్లు మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ నర్సింహచారి తెలిపారు. మంగళవారం ఆయన వరుసగా మూడో నెల పింఛన్లు అందించారు. ఒక్కొక్కరికి రూ.100 చొప్పున 215మందికి పింఛన్లు అందించామన్నారు. వ్యాపార సంఘం అధ్యక్షుడు సుధాకర్‌చారి, డెవలప్‌మెంట్‌ కమిటీ చైర్మన్‌ ఆంజనేయులు, చందు, నిరంజన్‌, దీపిక, నాగలింగం, రఘు తదితరులున్నారు.

‘శ్రీనివాస్‌గౌడ్‌ అబద్ధాలు చెప్పడం మానుకోవాలి’

హన్వాడ: మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ అబద్ధాలు చెప్పడం మానుకోవాలని కాంగ్రెస్‌ పార్టీ నాయకులు హితవు పలికారు. మంగళవారం మండలంలోని కిష్టంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఆదివారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ కిష్టంపల్లికి వచ్చి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడాన్ని వారు ఖండించారు. మహేందర్‌, కృష్ణయ్య, వెంకటయ్య, రామకృష్ణ, చెన్నయ్య పాల్గొన్నారు.

నవాబుపేటలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



నవాబుపేట: మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి నామస్మరణ మార్మోగింది. నారికేళ గురుస్వామి పడి పూజ సందర్భంగా మంగళవారం బ్రహ్మాజీ గురుస్వామి ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమం ఆకట్టుకుంది. తిరుపతి వెంకటేశ్వర గురుస్వామి ఈ పూజలు నిర్వహించారు. బ్రహ్మాజీ నారికేళ గురుస్వామిని గంగాజలం, పూలు తదితర వాటితో అభిషేకించారు. గురుస్వామికి అయ్యప్ప దండం, కొబ్బరి మొక్కలు అందించి ఉపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప గురుస్వాములను సన్మానించారు. మనోహర్‌శర్మ, జంగయ్య, రవి, సుదర్శన్‌, నర్సింహులు, భరత్‌, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్‌ చైర్మన్‌ నర్సింహచారి, మాజీ సర్పంచ్‌ గోపాల్‌గౌడ్‌, వ్యాపారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌, డాక్టర్‌ అమర్‌సింగ్‌ పాల్గొన్నారు.

మట్టి ట్రాక్టర్‌ పట్టివేత

రాజాపూర్‌: అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ రవి తెలిపారు. మంగళవారం చెన్నవెల్లి, తిర్మలాపూర్‌ గ్రామాల్లో పోలీసులు పెట్రోలింగ్‌ నిర్వహిస్తున్నారు. తిర్మలాపూర్‌ శివారులో దుందుభీ వాగు నుంచి మట్టిలోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఈ మట్టిని ఫిల్టర్‌ ఇసుకగా తయారు చేసేందుకు తరలిస్తున్నట్లు డ్రైవర్‌ జగన్నాథ్‌ తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

మహబూబ్‌నగర్‌ ఎడ్యుకేషన్‌: స్థానిక ఎంవీఎస్‌ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇద్దరిపై కేసు నమోదు

అడ్డాకుల: మండలంలోని చిన్నమునుగల్‌ఛేడ్‌కి చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఎస్‌ఐ ఎం.శ్రీనివాస్‌ తెలిపారు. గ్రామానికి చెందిన పాలెం నరేష్‌, అదే గ్రామానికి చెందిన అరుణ్‌ సాగర్‌, వన్నం పాండుల మధ్య సోమవారం స్వల్ప వివాదం ఏర్పడింది. నరేష్‌పై ఇద్దరు కలిసి దాడి చేసి గాయపర్చడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఆఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

జిల్లాస్థాయికి విద్యార్థుల ఎంపిక

మహమ్మదాబాద్‌: సీఎం కప్‌లో మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. మంగళవారం తహసీల్దార్‌ తిరుపతయ్య, ఎంఈఓ రాజునాయక్‌ల ఆధ్వర్యంలో వాల్‌బాల్‌, కబడ్డీ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేశారు. బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, నంచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌ పీడీ అబ్దుల్లా, డైరెక్టర్‌ సుజాత, రాంచందర్‌, శ్రీరాం, తిరుపతమ్మ, శ్రీనువాస్‌, వెంకటయ్య పాల్గొన్నారు.

■ దేవరకొండ మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాల అవరణలో మంగళవారం సీఎంకప్‌ మండల స్థాయి క్రీడలను అధికారులు ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్‌, ఖోఖో, ఫుట్‌బాల్‌, ఇంకాపలు క్రీడల్లో పోటీలు నిర్వహించారు. క్రీడలను ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ బాలరాం ప్రారంభించారు. హెచ్‌ఎంలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గండేడ్‌: క్రీడలతో శారీరక దారుడ్యంతో పాటు మానసికోల్లాసం పెంపొందుతుందని ఎంపీడీఓ దేవన్న, కాంగ్రెస్‌ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం కప్‌ క్రీడోత్సవాల్లో భాగంగా మంగళవారం బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడాపోటీలు ప్రారంభించారు. పీఏసీఎస్‌ చైర్మన్‌ లక్ష్మీనారాయణ, పీడీలు ఆంజనేయులు, భార్గవి ఉన్నారు.

అడ్డాకుల: అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాల్లో మంగళవారం సీఎం కప్‌ క్రీడా పోటీలను నిర్వహించారు. మూసాపేటలో తహసీల్దార్‌ రాజు, ఎంపీడీఓ కృష్ణయ్య, అడ్డాకులలో ఎంపీడీఓ శ్రీనివాస్‌, ఎంఈఓ కురుమూర్తి, మాజీ ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, సయ్యద్‌షఫీ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూసాపేటలో తహసీల్దార్‌ రాజు కబడ్డీ ఆడారు.



మూసాపేటలో కబడ్డీ ఆడుతున్న తహసీల్దార్‌ రాజు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా క్రీడా శాఖాధికారి శ్రీనివాస్‌

నవాబుపేట: గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్‌ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా శాఖాధికారి శ్రీనివాస్‌, నవాబుపేట మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ లింగం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలలు, గ్రామాలకు చెందిన క్రీడాకారులతో సీఎం కప్‌ క్రీడలు నిర్వహించారు. సీఎం కప్‌ క్రీడలకు మండలంలో అధికసంఖ్యలో క్రీడాకారులు హాజరు కావటం గొప్పవిషయమని వారు అన్నారు. తహసీల్దార్‌ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ జయరాంనాయక్‌, ఎంఈఓ నాగ్యానాయక్‌, దశరథ్‌నాయక్‌ ఉన్నారు.

భూత్పూర్‌: ఈ నెల 12న సీఎం కప్‌ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చినవారిని మండల స్థాయికి ఎంపిక చేశామన్నారు. పట్టణంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 11గంటలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బినామీలతో ‘ఉపాధి’ పనులు

- ప్రజావేదికలో గుర్తించిన అధికారులు

దేవరకద్ర: ఉపాధి హామీ పనుల్లో నిజమైన కూలీలతో కాకుండా బినామీలు ఉపాధి పనులకు హాజరైనట్లు అధికారులు గుర్తించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం 2023–24 సంవత్సరానికి సంబంధించి జరిగిన ఉపాధి హామీ పనులపై తొమ్మిది రోజులుగా నిర్వహించిన సామాజిక తనిఖీలపై ప్రజావేదిక నిర్వహించారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. ఉమ్మడి మండలంలోని 31 పంచాయతీలకుగానూ 19 పంచాయతీలకు సంబంధించిన పనులపై సమీక్షించారు. గ్రామాల్లో దాదాపు రూ.3.58 కోట్లు ఉపాధి కూలీలకు చెల్లించారని, రూ.1.17కోట్లు సీసీ రోడ్లు ఇతర పనులకు ఉపయోగించారు. క్రీడా ప్రాంగణాలను నిర్మించి అందులో నాణ్యమైన క్రీడా పరికరాలను ఏర్పాటు చేయలేదని డీఆర్‌డీఓ నర్సిములు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరికరాలను రికవరీ చేయాలని, వివిధ పనులో జరిగిన అవకతవకలను గుర్తించి రికవరీలు చేపట్టాలని ఆదేశించారు. అడిషనల్‌ డీఆర్‌డీఓ ముషాహిద బేగం, ఏపీడీ ప్రసాద్‌, అంబుడ్స్‌ పర్సన్‌ సంపత్‌కుమార్‌, డీవీఓ ప్రేమలత, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఓ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



అధికారులకు వివరణ ఇస్తున్న ఉపాధి సిబ్బంది